తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 30 -05-2024 పేజీ :-10

# జై హింద్ యాత్రలో పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) 2025 మే 29: అలంపూర్ నియోజకవర్గ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్,పిలుపు మేరకు బీజేపీ నీచ రాజకీయాలను ప్రజలకు వివరించడానికి జైహింద్ యాత్ర చేపట్టిన కాంగ్రెస్ ర్యాలీలో పాల్గొనేందుకు భారీ ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పాల్గొన్నారు.

# ప్రజల రక్షనే లక్ష్యం


- రోడ్డు భద్రతను మెరుగుపరచి ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రోడ్డు భద్రతా నియమాలను కఠినంగా అమలు
- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి )మే 29 :** సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రహదారి భద్రతపై గురువారం జిల్లా స్థాయి నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా రహదారి భద్రత ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ నేషనల్ హైవే ద్వారా చేపట్టే ప్రణాళికలను చర్చించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రమాదాలు నివారణ ప్రజలను రక్షించడంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రహదారి ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు కఠినంగా అమలు చేస్తున్నామని, తనిఖీలు నిర్వహిస్తూ వాహన చోదకులు నిబంధనలు పాటించాలని ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, వివిధ శాఖల అధికారుల భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.



# పంచాయితీ ఎన్నికల నిర్వహణపై నీలినీడలు వీడేనా..?

- ఎన్నికల నిర్వహణ ఆలస్యం అవుతుండటంచే ఆశావాహుల్లో నెలకొన్న గందరగోళం
- స్పెషల్ ఆఫీసర్ల నామ మాత్రపు పాలనతో ప్రజలు నానా అవస్థలు
- స్థానిక సమస్యలతో ఇప్పటికీ మాజీ సర్పంచ్ లను ఆశ్రయిస్తున్న ప్రజలు



లోకల్ బాడీల ఎన్నికల నిర్వహణ పట్ల నానాటికి నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా తెలంగాణలో లోకల్ బాడీల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో ఆశావాహులు అసంతృప్తికి గురవుతున్నారు. స్పెషల్ ఆఫీసర్ల నామ మాత్రపు పాలనతో స్పెషల్ పాలన మొక్కుబడిగా సాగుతున్నది. స్పెషల్ ఆఫీసర్ల పాలనతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తామెదురుకుంటున్న సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక, ఎలా పరిష్కారం పొందాలో తెలియక సమస్యల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు.

అందోలు, మే29, (ప్రజాజ్యోతి):

2లో

స్థానిక సర్పంచుల పదవీకాలం ముగిసిపోయినా ఇప్పటికీ మాజీలనే ప్రజలు ఆశ్రయిస్తుండటం పంచాయితీల్లో పాలన కొనసాగుతున్న తీరును అద్దం పడుతుంది. తెలంగాణలో ప్రభుత్వం మారిన వెంటనే పంచాయతీల ఎలక్షన్లు నిర్వహించాల్సి ఉన్నా ప్రభుత్వం వెనువెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించుటకు సుముకత వ్యక్తం చూపించకపోవడంతో రాష్ట్రంలో స్పెషల్ ఆఫీసర్ల పాలనకు దారితీసింది. ఆరు నెలల కాల పరిమితికి స్పెషల్ ఆఫీసర్లను నియమించినా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపట్ల సంతృప్తిగా లేని ప్రభుత్వం ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందనే కారణంతో మరోమారు స్పెషల్ ఆఫీసర్ల పాలన గడువు కాలాన్ని పొడిగించింది. కారణాలు ఏవైనా ప్రభుత్వం కాలపరిమితిని పొడిగించడం పట్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీపడే ఆశావాహులు ఒకింత అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు.

# సీడ్స్ దుకాణాలను పరిశీలించిన సీఐ,ఎస్ఐ

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) 2025 మే 29:జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్పెషల్ ఆఫీసర్ రవికుమార్ గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ మెంబర్లు అయినటువంటి సిఐ,రవి కుమార్ వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు,ఎస్సై ఎర్రవల్లి చౌరస్తా నందు శాంతి సీడ్స్ మరియు అన్నదాత ట్రేడర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.తనిఖీ లో భాగంగా విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టరు,మరియు బిల్లు లు పరిశీలించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ,, రైతులకు నాణ్యమైనటువంటి విత్తనాలు ఇవ్వాలి నకిలీ విత్తనాలు ఇస్తే కఠినమైన చర్యలు ఉంటాయి రైతులకు ఏవైతే ఇస్తున్నారో వాటి మీద ఖచ్చితంగా బిల్లు ఉండాలి బిల్లు లేకుండా ఇస్తే చర్యలు తప్పవని తెలపడం జరిగింది.వీరి వెంట మండల వ్యవసాయ అధికారి రవి కుమార్,ఎస్సై వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ ఎన్నికల నిర్వహణపై నీలినీడలు వీడేనా..?

ప్రభుత్వం మారిన వెనువెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ జరగలేదు. స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఏడాదిన్నర గడిచిపోయింది. ఎన్నికల నిర్వహణ ఆలస్యం అవుతుండడంతో సహజంగానే ప్రజలు ప్రభుత్వంలోకి వచ్చిన పార్టీ ఇచ్చిన హామీల అమలుకు డిమాండ్లు చేయడం పరిపాటి. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు వస్తే తమ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకే అవుతుందని ప్రతిపక్ష నాయకులు ఓటర్లను తమ వైపు తిప్పుకునే వెసులుబాటు లభించింది అని సంతోషంగా ఉన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రజల పక్షాన తమ గళం వినిపిస్తూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నంలో ప్రతిపక్షాలు స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ముందంజలో ఉన్నారన్న విషయం ప్రస్ఫుటమవుతుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే తన పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేసిన కింది స్థాయి నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలం చాటకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అధికార పార్టీ నాయకులు మదన పడుతున్నారు.

### జమిలీ ఎన్నికల గుబులు

ఐదు సంవత్సరాల కాల పరిమితికి లోబడి పని చేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే నాయకులకు జమిలి ఎన్నికల గుబులు పట్టుకుంది. కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికల నిర్వహణతో దేశం ఆర్థిక పురోగతిని సాధిస్తుందని, అందుకోసం అన్ని రాష్ట్రాలు కలిసి రావాలని తమ అభిప్రాయాన్ని బాహటంగానే వ్యక్తపరుస్తుంది. ఒకవేళ జమిలీ ఎన్నికలు సాధ్యపడితే భవిష్యత్తు రాజకీయ పరిస్థితులు తామనుకుంటున్న దానికి భిన్నంగా ఉండవచ్చని పరిమితికి మించి ఖర్చు చేసి, స్థానిక సంస్థల్లో గెలిచినా జమిలి కారణంగా రాష్ట్రంలో ఎన్నికలు త్వరగా వస్తే తమకు అనుకూలమైన ప్రభుత్వం ఉంటుందో ఉండదో అని ఆందోళన చెందుతున్నారు. తమకు అనుకూలమైన ప్రభుత్వం రాకపోతే అనుకున్న విధంగా అభివృద్ధి పనులు జరగవని ఎన్నికల్లో పోటీ చేయడం వృధా అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ పడే ఆశావాహులు గుబులు చెందుతున్నారు.

### ఎవరో ఒకరు ఉండాలి కదా పెద్దమనిషి

స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. కొన్ని పంచాయతీల్లో పరిస్థితులు పూర్తి భిన్నంగా మారుతున్నాయి. స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్నా స్థానిక సమస్యల విషయంలో ప్రజలు ఇప్పటికీ మాజీ సర్పంచులనే ఆశ్రయిస్తుండడం గమనార్హం. తాము అధికారంలో లేమని ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా అట్లా అంటే ఎట్లా సారూ.. ఎవరో ఒకరు ఉండాలి కదా పెద్దమనిషి.. లేకుంటే ఎట్లా కుదురుతుంది? అంటూ ప్రజలు ఎదురు ప్రశ్నిస్తున్న సంఘటనలను మాజీ సర్పంచులు పంచుకోగా అవి సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా బయటపడుతుండడంతో రాష్ట్రంలో స్పెషలాఫీసర్ల పాలన ఎంత అస్తవ్యస్తంగా సాగుతుందో ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. ఫలితాలు బేరీజు వేస్తూ తాత్సారం చేయకుండా ప్రభుత్వం వెంటనే ఎన్నికల నిర్వహణకు మొగ్గు చూపాలని తద్వారా స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధుల ద్వారా స్థానిక పాలనను గాడిన పెట్టాలని ప్రముఖులు కోరుతున్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనగాగాలి.

**జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు.**

**ప్రజాజ్యోతి మే 29.(గద్వాల డివిజన్):** ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు పారదర్శకంగాసమయానుకూల చెల్లింపులతో జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. గురువారం కేటి దొడ్డి మండలంలోని కొండాపురం గ్రామం లోని ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహించబడుతున్న ప్రక్రియలను సమగ్రంగా పరిశీలించారు.అధికారులు సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ ధాన్యం నాణ్యత కొనుగోలు ధరలు త్రాసు పనితీరు గోడౌన్ సదుపాయాలు రైతులకు జారీ చేసే కొనుగోలు రసీదులు రైతుల నుంచి ధాన్యం తీసుకునే విధానం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా వ్యవస్థబద్ధంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా పకడ్బందీ పద్ధతిలో కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలన్నారు. అవసరమైతే తక్షణ చర్యలు తీసుకుని లోపాలను సరిచేయాలని సూచించారు.

# పాత్రికేయులకు శిక్షణ శిబిరాల వల్ల జ్ఞానాన్ని పెంచుకోవచ్చు

**నాగర్ కర్నూల్ మే 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ శిబిరాల వల్ల జ్ఞానం పెరుగుతుందని, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.నాగర్కర్నూల్ జిల్లా నల్లమల్ల ప్రాంతంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని అటవీ శాఖ వనమాలిక వద్ద తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం, అటవీశాఖ సౌజన్యంతో గురువారం రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ తరగతులు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం ఉపన్యాస కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి తో కలిసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మధు గౌడ్ వహించగా,ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి హాజరయ్యారు,ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు వాస్తవానికి ములుగు జిల్లాలో ప్రారంభించాలని అనుకున్న సాంకేతిక సమస్యలు అవాంతరాలు ఎదురు కావడంతో అకాడమీ నిర్ణయంతో నల్లమల్ల ప్రాంతాన్ని ఎంచుకున్నామన్నారు. దాదాపు 150 మంది ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శిక్షణ తరగతులకు తమ పేర్లు నమోదు చేసుకున్నారని రెండు సెషన్ల లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా జర్నలిజంలో ఎదురవుతున్న సమస్యలు వర్తమానం వివిధ అంశాలపై వక్తలు మాట్లాడతారని, జర్నలిస్టులకు జ్ఞానం పెంపొందించుకునేల వివిధ అంశాలతో కూడిన 10 పుస్తకాల కిట్టును అందిస్తున్నామని ఆ పుస్తకాలు మీకు ఎంతో జ్ఞానాన్ని పెంపొందిస్తాయని గుర్తు చేశారు. ఈ ప్రారంభ సమావేశంలో ప్రముఖ సంపాదకులు కె శ్రీనివాస్, విశాలాంధ్ర ఎడిటర్ ఆర్ వి రామారావు, పియాడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి, రాములు, తెలంగాణ మీడియా సిబ్బంది పూర్ణచంద్రరావు, మేనేజర్ శనేశ్వర రెడ్డి, ఓ ఎస్ డి రెహమాన్, స్థానిక నాయకులు సాయిబాబా, బొంత ప్రభాకర్, వెంకటయ్య, శ్రీధర్ లక్ష్మీపతి, దాదాపు 80 మంది పాత్రికేయులు పాల్గొన్నారు.

# జనభేరి విజయంతో మరింత ఉత్సాహంతో పనిచేస్తాం

**వనపర్తి ప్రతినిధి, మే 29 (ప్రజా జ్యోతి):** సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం నిర్వహించిన జనభేరి బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చి మమ్మల్ని ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన జనభేరి సభ సక్సెస్ వెనుక బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుల సమిష్టి కృషి దాగి ఉందన్నారు. సభను విజయవంతం చేయాలని కేవలం ఒక్క పిలుపు ఇవ్వడంతో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 20 వేల మంది స్వచ్ఛందంగా తరలివచ్చారని, దీంతో మాపై బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహంతో పనిచేస్తామన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీకి ఆడపడుచుల అండదండలు మెండుగా ఉన్నాయని అనడానికి నిన్న జరిగిన జనభేరి సభ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు గ్రామస్థాయి నుంచి ఒక పటిష్టమైన వ్యవస్థ, క్యాడర్ ఉంటుందని అలాంటి పార్టీలకు దీటుగా జనభేరి సభ విజయవంతం కావడం వెనుక జిల్లా ప్రజలకు మాపై ఉన్న నమ్మకాన్ని గుర్తుగా సూచిస్తుందన్నారు. కొద్దిమందితో ప్రారంభమైన బీసీ పొలిటికల్ జేఏసీ నేడు ఒక వ్యవస్థగా మారిందన్నారు. మేము జనభేరి సభ



ద్వారా ప్రజల ముందు పెట్టిన డిమాండ్లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు పరిష్కరించాలని లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ తరపున అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి వారిని గెలిపించుకుని సమస్యలు కూడా మేమే పరిష్కరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 29:** గోవుల అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని కోయిలకొండ ఎక్స్ రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును గురువారం నాడు ఆకస్మిక తనిఖీ చేసి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా సరిహద్దులో 05 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. 24 గంటలు నిరంతరం పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా గోవుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణావిషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని చట్టవిరుద్ధంగా ఆవు దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ మే 29(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద భాగ్యలక్ష్మి కాలనీ కి చెందిన కె.కిరణ్ కుమార్ తండ్రి కె.కేదారి(41) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారుడు కె.కిరణ్ కుమార్ కు 2.00 లక్షల రూపాయలను మంజూరు చేయించి లబ్ధిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు వేల గొంతులతో స్వాగతం పలకాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్**

**హలో మాదిగ చలో ఓరుగల్లును జయప్రదం చేయాలి**



**యాచారం, మే 29 (ప్రజాజ్యోతి):** మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకాన్ని రాష్ట్రపతి భవన్ లో నిలబెట్టి పద్మశ్రీ పురస్కారంతో తిరిగి వస్తున్న,మాదిగ జాతి అధినేత మంద కృష్ణ మాదిగకు మాదిగ పాటలతో, నినాదాలతో వేల డప్పులతో ఘన స్వాగతం పలకాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ మాదిగ అన్నారు. మహేష్ గురువారం యాచారంలో మాట్లాడారు. మే 31హలో మాదిగ ఛలో ఓరుగల్లును జయప్రదం చేయాలని తెలిపారు. కులం పేరు చెప్పుకోవడానికే బయపడే స్థాయి నుంచి మాదిగ పేరు పక్కన మందకృష్ణ పద్మశ్రీ తీసికొచ్చి పెట్టాడని అన్నారు. పల్లెల్లోనే పలకరింపుకి నోచుకోని కులాన్ని, రాష్ట్రపతి భవన్ లో బలంగా పలికించాడని జాగృతం లేని జాతి మాట్లాడేలా చేసాడని అన్నాడు. రిజర్వేషన్ ఫలాలతో పాటు ఆత్మగౌరవ బావాల బావుటా ఎగురవేశాడనీ అన్నారు. మే 31న చలో ఓరుగల్లుకు మాదిగలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**కుత్బుల్లాపూర్ మే 29(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం ఉప కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులతో వివిధ డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలాంటి విపత్తులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిబ్బందిని సమాయత్తం చేస్తూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సిద్ధంగా ఉండాలని, అలాగే వివిధ కాలనీలలో, బస్తీలలో కొనసాగుతున్న రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జంట సర్కిళ్ల లోని బస్తీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ డివిజన్లలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలలో పిల్లలు, పెద్దలకు ఆహ్లాద భరితంగా ఉన్న పార్కులను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఓపెన్ జిమ్ ల నిర్వహణ, ప్రహరీ గోడ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలన్నారు. జంట సర్కిళ్ల పరిధిలోని శ్రీనివాస్ నగర్, కళావతి నగర్, దేవేందర్ నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేస్ 1 కాలనీలలోని స్మశాన వాటికలను ఆధునీకరించి మోడర్న్ గ్రేవ్ యార్డ్ నిర్మించాలని సూచనలు చేశారు. మోడల్ మార్కెట్లను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా 100% వినియోగించాలి. అవసరమైన చోట కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అవసరమయ్యేలా చూడాలి. జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సిగ్నల్ లను ఏర్పాటు చేయాలి.జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులలోని సిబ్బంది కోసం విశ్రాంతి గదులు, టాయిలెట్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలి. పరికిచెరువులో మురుగునీరు కలవకుండా శుద్ధికరణ చర్యలు చేపట్టి చెరువును సుందరీకరించాలి. 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో అసంపూర్తిగా మిగిలిపోయి ఉన్నా పనులను చేపట్టి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి



తేవాలి. 129 సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. 130 సుభాష్ నగర్ డివిజన్ రాజీవ్ గృహకల్ప నుంచి ఎస్.ఆర్. నాయక్ నగర్ వరకు నాలా పనులను అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మించాలి. విద్యాసంస్థలు, ఆస్పత్రులు అధికంగా ఉన్న చింతల్ మెయిన్ రోడ్ లో పాదాచారులు రోడ్డు దాటేందుకు అనుగుణంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి. పాపయ్య యాదవ్ నగర్ నుంచి బాలానగర్ బిబిఆర్ ఆసుపత్రి వైపుగా వెళ్ళే నాలా విస్తరణ పనులను చేపట్టే విధముగా కూకట్ పల్లి సర్కిల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టాలి. తద్వారా కుత్బుల్లాపూర్ లో వరద ప్రవాహం సాఫీగా సాగుతుందని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని, ఈ పథకాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన డివిజన్ వార్డు ఆఫీసులలో నిర్ణీత సమయాన్ని నిర్దేశించి అధికారులు, సిబ్బంది ఉండి ప్రజలకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, విజయ శేఖర్ గౌడ్, రషీదా మహమ్మద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కెఎం.గౌరీష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డీఈ లు పాపమ్మ, శిరీష, రూపాదేవి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలి

**సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మే 29 (ప్రజా జ్యోతి) :** రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పదిహేను లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఏఈ శ్రావణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ లో కొన్ని ఇండ్లు తక్కువ ఎత్తులో ఉండడంతో రోడ్డు నిర్మిస్తే ఎత్తు పెరిగి వర్షాకాలంలో ఇబ్బంది అవ్వుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ వరద నీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకుని సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు



ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, మల్లేష్, ముజీబ్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఫలితాలను ప్రకటించిన సత్వసుకున్ లైఫ్ కేర్

**హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) :** సువాసన, గృహ అలంకృతి ఉత్పత్తుల ప్రముఖ తయారీదారు సత్వ సుకున్ లైఫ్‌కేర్ లిమిటెడ్ రూ.48 కోట్ల ఈక్విటీ షేర్ల వరకు రైట్స్ ఇష్యూ ప్రకటించిందని ఆ సంస్థ ఎండీ మిత్ టి బ్రహ్మభట్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి రైట్ ఎక్విటీ షేర్ కు రూ.1 ధర కలిగి మొత్తం రూ.48 కోట్లు అని, ఇది సంస్థ మూలధనాన్ని బలోపేతం చేసి తదుపరి విస్తరణకు వినియోగించనుందని తెలిపారు. మే 28న ప్రారంభమై ఈ రైట్ ఇష్యూ జూన్ 26 న ముగుస్తుందన్నారు. సెబీ నియమాల ప్రకారం, అన్ని హక్కుల కల్పనలు, కేటాయింపులు కేవలం డీమాటీరియలైజ్డ్ రూపంలో మాత్రమే ప్రాసెస్ చేయబడతాయని పేర్కొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి):** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో రైతు వేదిక నందు విత్తన డీలర్లకు పురుగుమందులు ఎరువుల డీలర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు, చేవెళ్ల ఎస్సై వనం శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ... విత్తన్న డీలరు తమ లైసెన్స్ కాపీలను కనిపించేటట్టు గోడకు అతికించాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్కులు విధిగా నమోదు చేయాలని అలాగే ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని నాణ్యమైన విత్తనాలు అందించాలని నకిలీకి తావు లేకుండా చూడాలని తెలిపారు. ఎస్సై శిరీష మాట్లాడుతూ... ఏదైనా నకిలీ సంబంధించిన విత్తనాలు అమ్మిన లూజు విత్తనాలు అమ్మిన పీడియాట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## చేతి పరికరాలను ఆవిష్కరించిన బాష్ పవర్ టూల్స్

హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) : ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ టెక్నాలజీ, సేవల సరఫరా సంస్థల్లో ఒకటైన బోష్ లిమిటెడ్ తాజాగా వృత్తి నిపుణులు, మేస్త్రీలు, ఇళ్ల వినియోగదారుల కోసం సరికొత్త చేతి పరికరాలను విడుదల చేసినట్లు బాష్ ఇండియా పవర్ టూల్స్ డివిజన్ ఇండియా, సార్క్ ప్రాంతీయ ప్రెసిడెంట్ నిషాంత్ సిన్హా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త పరికరాలను డీఐవై వినియోగదారులు, కళాకారులు, వాణిజ్య నిపుణులు, ఎలక్ట్రీషియన్ల అవసరాల కోసం చాలా ఆలోచనాత్మకంగా డిజైన్ చేసినట్లు తెలిపారు. బాష్ పవర్ టూల్స్ ఇండియా సంస్థలో యాక్సెసరీస్ విభాగం బిజినెస్ అధిపతి ప్రదీప్ ఆనంద్ మాట్లాడుతూ వీటిలో ఎర్గోనామిక్ గ్రీన్ రేంజ్, ప్రొఫెషనల్ బ్లూ రేంజ్, వెయ్యి వోల్టుల వరకు విద్యుత్ భద్రత కోసం రూపొందించిన ప్రత్యేక వీడీఈ-ప్రామాణిక సాధనాలు కూడా ఉన్నాయన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యాచారం, మే 29 (ప్రజాజ్యోతి):** నాడు గురువులు నేర్పిన విద్య వల్లే నేడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని నాటి గురువుల్ని సన్మానించడం గౌరవప్రదంగా భావిస్తున్నామని పూర్వ విద్యార్థులు అన్నారు. చౌదరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 1996 - 97 బ్యాచ్ కు చెందిన ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. దాదాపు 29 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేదికపై ఒకే చోట కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారంతా ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని నాటి బడి పరిసరాలతో పాటు బడిలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్య నేర్పిన గురువుల్ని సగౌరవంగా సన్మానించారు. వివిధ స్థానాల్లో స్థిరపడిన విద్యార్థులంతా తమను ఆహ్వానించి



సన్మానించడం ఆనందంగా ఉందని టీచర్లు అన్నారు. కార్యక్రమంలో టీచర్లు హనుమంత్ రెడ్డి, ఇదుకుల్ల యాదయ్య, కమలమ్మతోపాటు విద్యార్థులు సిద్దాపురం శ్రీకాంత్, షబ్బీర్, స్వరూప, కొమ్ము ప్రకాష్ రావు, అమృత తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎం వారి ఎక్స్‌క్లూజివ్ ఓపెన్ హౌస్‌లో ఆన్

**శేరిలింగంపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** భద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ తన పీజీ డీఎం ప్రోగ్రామ్‌లో చేరాలనుకుంటున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు 2025 మే 31న శనివారం ఉదయం 11 నుండి సాయంత్రం 5 గంటల దాకా ఒక ఎక్స్‌క్లూజివ్ ఓపెన్ హౌస్‌ను (ముఖాముఖి సమావేశాన్ని) నిర్వహిస్తోంది. కార్యక్రమం జరిగే ప్రదేశం: క్రిస్టల్ ప్యాలెస్ ఏ,బి మనోహర్ హోటల్, బేగంపేట్, హైదరాబాద్. బద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆఫర్ చేస్తున్న ఫ్లాగ్‌షిప్ కోర్సు పిజిడిఎం ప్రోగ్రామ్. ఏ ఐ సి టి ఈ అనుమతి ఉన్న ఈ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ వ్యవధి 2 సంవత్సరాలు.ఇందులో తక్షణ ప్రాతిపదికన అడ్మిషన్ పొందేందుకు, ప్రోగ్రామ్ గురించి, క్యాంపస్ గురించి తెలుసుకునేందుకు ఈ ఓపెన్ హౌస్ ఈవెంట్, స్టూడెంట్స్‌కు, పేరెంట్స్‌కు ఒక చక్కటి, విలువైన అవకాశాన్ని అందిస్తోంది. ఈ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన విశేషం ఏమిటంటే, అర్హత ఉన్న అభ్యర్థులకు 20% స్కాలర్‌షిప్‌ను అందించడం. అకడమిక్ అచీవ్‌మెంట్స్, ఎంట్రన్స్ ఎగ్జామ్ స్కోర్ల ఆధారంగా విద్యార్థులు అదనంగా మెరిట్-బేస్ట్ స్కాలర్‌షిప్‌ను కూడా పొందే అవకాశం ఉంది. ఆసక్తి కలిగిన విద్యార్థులకు బి ఎస్ ఎం డీన్‌తో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫ్యాకల్టీ ప్యానెల్‌తో నేరుగా మాట్లాడటానికి అవకాశం లభిస్తుంది. ప్రోగ్రామ్ కరికులం, టీచింగ్





మెథడాలజీలు, కెరీర్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన సపోర్ట్ గురించి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దీంతో పాటు అకడమిక్ ఆప్షన్లను, కెరీర్ మార్గాలను, ప్రోగ్రామ్‌లో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా వివరిస్తారు.మేనేజ్‌మెంట్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్వాగతం చెప్పడానికి మేము ఉత్సుకతతో ఎదురుచూస్తున్నాం. బిఎస్ ఎం లో ఉన్న అడ్వాంటేజీ గురించి తెలియజెప్పడానికి విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నాం అని భద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్, డాక్టర్ ప్రభు అగర్వాల్ తెలిపారు.మా పి జి డి ఎం ప్రోగ్రామ్, విద్యార్థులను ఫ్యూచర్ బిజినెస్ లీడర్లుగా తీర్చిదిద్దుతుంది. శరవేగంగా మారుతున్న గ్లోబల్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్‌కు తగినట్లుగా వారికి అడ్వాన్స్‌డ్ స్కిల్స్‌ను నేర్పిస్తుంది. ఆన్-స్పాట్ అడ్మిషన్, స్కాలర్‌షిప్ ఆఫర్ల ద్వారా, అర్హులైన విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను అందించాలని, తద్వారా వారు, సక్సెస్‌ఫుల్ కెరీర్‌ను నిర్మించుకునేందుకు బలమైన పునాదులు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై కంటైనర్ లారీ బీభోత్సవం

**రాజేంద్రనగర్, మే 29 (ప్రజా జ్యోతి) :** ఓ కంటైనర్ లారీ బీభత్సం సృష్టించి అదుపుతప్పి ఔటర్ రింగ్ రోడ్ పైనుంచి సర్వీస్ రోడ్ పై బోల్తా కొట్టి డ్రైవర్ క్లీనర్ ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్లగూడ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ నుండి కంటైనర్ (%ఖూా 10 ా% 9205) లారీ గురువారం తెల్లవారుజామున కేకే మెటీరియల్ లోడుతో డ్రైవర్ అసీమ్ నాజర్ అబ్దుల్ రెహమాన్, క్లీనర్ విసాగ్ ఇద్దరూ కంటైనర్ లారీ శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పై వెళుతుండగా శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్లగూడ వద్దకు రాగానే కంటైనర్ లారీ ఒక్కసారిగా ఔటర్ రింగ్ రోడ్ పై నుండి సర్వీస్ రోడ్ పై బోల్తా కొట్టింది ఈ ఘటనలో లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్ ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇల్లారి ప్రమాదానికి డ్రైవర్ నిద్ర మత్తులో అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడపడం వల్లే జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. కంటైనర్ లారీ బోల్తా కొట్టిన సమయంలో సర్వీస్ రోడ్ పై ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని పోలీసులు పేర్కొన్నారు.



# సైబరాబాద్ పోలీస్ హెచ్ఎమ్డీఏ సంయుక్త సమావేశం



**శేరిలింగంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి):** రానున్న వర్షాకాలం, ట్రాఫిక్ సమస్యలపై సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్, హెచ్ఎమ్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్ ఇతర అధికారులు గురువారం సైబరాబాద్ సీపీ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, హెచ్ఎమ్డీఏ అధికారులు పాల్గొని, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలో వర్షాకాలంలో రవాణా సమస్యలు, ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించుకున్నారు. ఈ సమావేశంలో చర్చించన ముఖ్య అంశాలు ముఖ్యమైన జంక్షన్లలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి అండర్పాస్ లు, ఫ్లైవోవర్లు, పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలన్నారు. ఓఆర్ఆర్ లో ప్రధాన ట్రాఫిక్ బాటిల్నెక్ ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల పరిశీలనకు ఆదేశాలిచ్చారు. నిర్దేశిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యూహాలపై చర్చించారు. పాద చారులు, ద్విచక్ర వాహన డ్రైవర్ల రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక సర్వీస్ రోడ్లను, ప్రత్యేక పాదచారి మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఆర్ లో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, తక్షణమే పరిష్కరించాలన్నారు. టి జి పి ఏ, నార్సింగి రోటరీలు, పివిఎన్ఆర్ ఎక్స్ ప్రెస్వే వంటి కీలక రహదారులపై సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రహదారులు అభివృద్ధి, పాదచారుల నడక మార్గ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు. ట్రాఫిక్ సమస్యకు కారణమయ్యే డ్రైనేజ్ పనులు, రోడ్డు మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో హెచ్ఎమ్డీఏ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, హెచ్ జి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ పరమ్ జ్యోతి, హెచ్ఎమ్డీఏ చీఫ్ ఇంజినీర్ రవీందర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, ఇతర ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు, ఇతర హెచ్ఎమ్డీఏ అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ నిర్లక్ష్యంతో.. నిండు ప్రాణం

**చేవెళ్ల ప్రజా వైద్యశాలలో ఘటన**

**డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని కుమారుడు డిమాండ్**

పెద్దల సమక్షంలో ఏడు లక్షలకు ఒప్పందం?



**చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి):** డాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలికొన్న ఘటన చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రజా వైద్యశాల(నర్సింగ్ హెూమ్) లో గురువారం జరిగింది. డాక్టర్ నిర్లక్ష్య వైద్యం వల్లే తమ తండ్రి మరణించాడని కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకెళ్తే చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన కల్లెంల నర్సింలు తండ్రి రాములు వయసు 50 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం. గత ఆరు నెలల నుంచి బొడ్డు పైన కంతి రావడంతో బాధపడుతున్నాడని పట్నం మహేందర్ రెడ్డి, నర్సింగ్ హెూమ్ లో చూయించగా 28వ తేదీన నర్సింగ్ హెూమ్ డాక్టర్ విజయ్ ఆపరేషన్ చేస్తానని మధ్యాహ్నం ఒకటి గంటలకు అడ్మిట్ చేసుకొని సాయంత్రం నాలుగు గంటలకు ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్లి గంటసేపు ఆపరేషన్ చేసి తీసుకువచ్చారన్నారు. 29వ తేదీన ఉదయం 11 గంటలకు తన తండ్రికి నోరు ఎండిపోతుందని కుమారుడు చెప్పడంతో డాక్టర్ మౌత్ వాష్ చేయించమని చెప్పగా తన తండ్రికి లేవడానికి వీలు కావడం లేదని డాక్టర్కు తెలిపారు డాక్టర్ సెలైన్ ఎక్కించగా తన తండ్రికి గ్లూకోజ్ ఎక్కడం లేదని తన కుమారులు డాక్టర్ మరోసారి తెలిపాడు. అతను నిర్లక్ష్యంగా గ్లూకోజ్ బాటిల్ సరిగా లేదని తెలిపాడని కుమారుడు అట్టి ఆసుపత్రిలో వైద్యం సరిగా జరగట్లేదని డాక్టర్ నిర్లక్ష్యపు వైద్యం చేస్తున్నాడని గమనించి చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే తన తండ్రి చనిపోయాడని అక్కడ డాక్టర్లు తెలిపారు. తన తండ్రికి నిర్లక్ష్యపు వైద్యం చేసిన డాక్టర్ విజయ్ కుమార్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతనిపై చట్టపరమైన చర్యలు మృతుని కుమారుడు శ్రీకాంత్ పోలీసు వారిని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.ప్రాణం ఖరీదు 7 లక్షలు వెలకట్టినట్టు సమాచారం.

# టీజేఎఫ్. టీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ సంస్థల యొక్క 25 సంవత్సరాల వార్షికోత్సవం

**కల్హే ర్ 29.మే టప్రజాజ్యోతి :** హైద్రాబాద్ జలవిహార్ లో సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలంగాణా జెర్నలిస్ట్ ఫోరమ్ ద్వారా పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించుకుంటునందున ఇట్టి కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మన యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని టి యు డబ్ల్యూ జే. టహెజ్ 143ఊ నియోజవర్గ అధ్యక్షులు అమృతం పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేసిన ఏకైక జర్నలిస్ట్ యూనియన్ టీజెఫ్ తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం టీ యు జె ఎఫ్ (హె 143 ) ఏర్పాటు అయ్యింది. 25 సంవత్సరాలు జర్నలిస్టుల హక్కుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన టి. జె. ఎఫ్. కృషి అభినందనియమన్నారు.





## ఘనంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దంపతుల వివాహా మహెూత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, మే 29 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సతీమణి శ్యామలాదేవి ఆదర్శ దంపతుల 40 సంవత్సర వివాహ వార్షికోత్సవం సందర్భముగా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, శివసాగర్, చంద్రమౌళి, సాగర్, సంపత్, లక్ష్మి నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, చంద్రమౌళి తదితరులు ఎమ్మెల్యే దంపతులకు పెల్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో సంజీవరెడ్డి, పురంధర్ రెడ్డి ఆదర్శ దంపతులకు అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా చిరునవ్వుతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన కొప్పుల రాజశేఖర్ రెడ్డిని రాష్ట్ర బిజెపి ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) సభ్యుడు కేశపల్లి వెంకట్ రాం రెడ్డి ఘనంగా సన్మానించారు. గురువారం వికారాబాద్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి ఆయన ఎండోమెంట్ సెల్ రాష్ట్ర నాయకులతో, కార్యకర్తలతో కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ పటిష్టతకు కృషి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందనేందుకు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ప్రత్యక్ష సాక్షి అన్నారు. పార్టీ ఆయన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ నాయకులు అన్నపుజ్జిలా సూర్య ప్రకాష్, నిరంజన్ దేశ్య, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన ట్రాఫిక్ సీఐ

**- వాహనదారులకు స్వల్ప ఊరట**

**చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి కెజీఆర్ ఫంక్షన్ హాల్ ప్రక్కన గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలకు వాహన దారులు గురవుతున్నారు. వాహనదారుల ఇబ్బందిని చూసి చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం తన సిబ్బందితో కలిసి హైవేపై గుంతలను కంకర మట్టితో పూడ్చి వేయించారు. దీనితో కొంతవరకు వాహనదారులకు స్వల్ప ఊరట లభిస్తుంది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... వర్షాలతో రోడ్డు దెబ్బ తిన్నాయని వాహనదారులు గుంతలు చూసి జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు. రోడ్డుపై నడిచేటప్పుడు వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా అధ్యక్షుని సన్మానించిన అనంత్ రెడ్డి

చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి): వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కొప్పుల రాజశేఖర్ రెడ్డిని వికారాబాద్ లో ఏర్పాటుచేసిన సన్మాన సభ కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీలో కష్టపడిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైభవ్ రెడ్డి, శర్వలింగం, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, ఎర్రవల్లి అశోక్, అభిషేక్ రెడ్డి మధుసూదన్ రెడ్డి కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులతో మరింత ప్రోత్సాహకం



యాచారం, మే 29 (ప్రజాజ్యోతి): వికసిత కృషి సంకల్ప అభియాన్ లో బాగంగా చౌదర్పల్లి రైతు వేదిక వద్ద గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పలు శాస్త్రవేత్తలతో పాటు ఉద్యాన, వ్యవసాయ అధికారులు పాల్గొని ఖరీఫ్ పంటల సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ రైతులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల్ని మరింత ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పంటల్లో ఎరువుల సమతుల్యతతో పాటు సహజ (సేంద్రీయ) వ్యవసాయ పద్ధతులను అవలంబించాలన్నారు. పంటల్లో అధిక దిగుబడులకు సమాచార సాంకేతిక ఆధునిక పరికరాలను ఉపయోగించి నాణ్యమైన ఉత్పాదకతను పెంచుకోవాలని రైతులకు వివరించారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల లబ్ధి పొందాలని సూచించారు. ఇందుకు సంబంధించిన కార్యక్రమ వివరాలను రైతులు వీక్షించేలా టెలివిజన్ ద్వారా వ్యవసాయ కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కేవీకే కో ఆర్డినేటర్, వవసాయ సహాయ సంచాలకులు సుజాత, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, డా. చంద్రకాంత్, శాస్త్రవేత్తలు నాగార్జున, శ్రీకృష్ణ, ఎంఏఓ రవినాద్ ఇతరులతోపాటు ఉద్యాన శాఖ, వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో దొంగతనం

యాచారం, మే 29 (ప్రజాజ్యోతి) నజ్దిక్ సింగారంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో గుర్తు తెలియని కొందరు దొంగతనానికి పాల్పడి హుండీతో సహా విలువైన వస్తువుల్ని అపహరించారు. అర్చకులు మాడపాటి సిద్దేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నందివనపర్తికి చెందిన సిద్దేశ్వర్ (56) గత రెండేళ్లుగా నజ్దిక్ సింగారంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులుగా పనిచేస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో ఈనెల 28న పూజలు పూర్తయ్యాక రోజు మాదిరిగానే ప్రధాన ద్వారానికి తాళం వేసి ఇంటికి వెళ్లారని తెలిపారు. ఈనెల 29న ఉదయం ఆలయానికి చేరుకోగానే ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి ఉందని గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ఐదు గ్రాముల పుస్తెలతాడు, రెండు తులాల మెట్టెలు, నగదుతో ఉన్న హుండీని అపహరించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## జై హింద్ యాత్ర ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రకుత్బుల్లాపూర్ మే 29(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిఎస్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కెజిఆర్ కన్వెన్షన్ వరకు నిర్వహించిన జై హింద్ యాత్ర ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్,మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రాజ్యసభ సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జై హింద్ యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు...అనంతరం కెజిఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన జై హింద్ సభలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ఆపరేషన్ సింధూర్ పై బిజెపి పార్టీ చేసిన నీచ రాజకీయ ధోరణి ప్రజలకు వివరించాలన్నారు.. దేశ సరిహద్దులో, మన దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులకు యావత్ దేశం అండగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్,మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి సంఘీభావం తెలుపడం జరిగింది అన్నారు.. ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ పిలుపుతో దేశ వ్యాప్తంగా చేపట్టే జై హింద్ యాత్ర సభ కుత్బుల్లాపూర్ నుండి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు..ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,రాజ్యసభ సభ్యులు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజకవర్గల ఇంచార్జ్ లు,చైర్మెన్ లు,మహిళ కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, న్ స్ యూ ఐ నాయకులు, సేవదల్ నాయకులు,బీసీ సెల్ సభ్యులు, ఎస్సి సెల్ సభ్యులు,మైనారిటీ సెల్ సభ్యులు,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## భక్తి శ్రద్ధలతో బొడ్రాయి గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మే 29 : మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో బొడ్రాయి, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. గురువారం నుండి ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జూన్ మూడవ తేదీ వరకు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. మొదటి రోజు గణపతి పూజ, పుణ్యా వచనం, మంటప ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, హెూమం, దేవతామూర్తుల ఊరేగింపు, సాయంత్రం జిల్లా దివాసం, ప్రదోషకాల పూజ, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం మండప ఆరాధన, దేవత మూల మంత్రం ఆహ్వానం, విగ్రహాలకు విశేష పూజలు అభిషేకం, ధాన్య ,ఫల, పుష్ప ప్రదోషకాల పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపడతామని



ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు

## కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ కార్యక్రమం

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుసంగిలో విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు పి. అశోక్ అధ్యక్షతన 10 వ తరగతి పాసైన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ 10 వ తరగతి తర్వాత తమ తదుపరి విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని చదువు మధ్యలో ఆపివేయరాదని తమకు ఆసక్తి ఉన్నటువంటి కోర్సులను ఎంచుకొని బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థులు తమ ఉన్నత విద్య అవకాశాలు పొందడంలో ఉపాధ్యాయులు సహకారం అందిస్తారని అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మునగాల మురళి విద్యా మరియు ఉపాధి అవకాశాలు ఎంచుకోవడంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల పాత్రను గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, సుభాష్, సిఆర్పి మొగులయ్య, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## 25వ వార్షికోత్సవం హైదరాబాదులో ఘనంగా నిర్వహణకు సన్నాహాలు

నారాయణఖేడ్, మే 29: తెలంగాణ జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ (%జీజీ - ఖజెజీ ఎ%143) 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31వ తేదీన హైదరాబాదు జలవిహార్‌లో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యేందుకు సిద్ధంగా ఉండాలని %ఖజెజీ ఎ%- 143 నియోజకవర్గ అధ్యక్షులు అమృతం పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నుండి జర్నలిస్టుల హక్కుల కోసం, తెలంగాణ ఉద్యమంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు గొంతు కలిపిన ఏకైక జర్నలిస్టుల సంఘం %జీజీ% అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ అనంతరం %ఖజెజీ (ఎ%143) పేరుతో %జీజీ% కొనసాగుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా %జీజీ% చేసిన కృషి అభినందనీయం అని పేర్కొన్నారు.





# ఘనంగా R.R చికెన్ సెంటర్

### కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శివం హిల్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ చికెన్ సెంటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి  రవి గౌడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్  మాట్లాడుతూ బొమ్మల గుడి ప్రాంతంలోని దినదిన అభివృద్ధి చెందుతున్న కాలనీలకు అతి సమీపంగా చికెన్ సెంటర్ ను ఏర్పాటు చేసి వచ్చే కస్టమర్లు అందరికీ నాణ్యమైన చికెన్ ను అందించాలని అన్నారు. కాలనీలకు అతి చౌరవగా ఉండే విధంగా ఒక సెంటర్ లో ఏర్పాటు చేసిన షాప్ యజమానులకు అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో షాపు యజమాన్యం వారి కుటుంబ సభ్యులు,వీరన్న గుట్ట ప్రాంతవాసులు మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ థీమ్ పార్క్ పనుల పరిశీలన

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ మరియు ఎన్జీవోస్ కాలనీ లో కోటి 99 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న ఉమెన్స్ థీమ్స్ పార్క్ పనులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి  మరియు సంబంధిత ఇంజనీరింగ్ విభాగం  ఎస్ ఈ అశోక్ రెడ్డి ఈ ఈ రమేష్ బాబు డి ఈ దామోదర్ రావు  మరియు జలమండలి డీజీఎం రాజగోపాల్  కలిసి పర్యవేక్షించడం జరిగింది. అనంతరం కాలనీ లోని పలు సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ను కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మరియు వీలైనంత త్వరగా పార్క్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు,ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్ కుమార్, జలమండలి మేనేజర్ భవ్యారెడ్డి, కాలనీ సభ్యులు పంపన వెంకటేశ్వర్లు, ప్రవీణ్, వర్ధిని, వాణి, తరుణం, శర్మ మరియు డివిజన్ పార్టీ నాయకులు శరత్ కుమార్, జైపాల్ రెడ్డి, పవన్ రెడ్డి, సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

# ఆపదలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 29 :** తూప్రాన్ మున్సిపల్ 11వ వార్డు పడాలపల్లి లోని మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందించారు, లబ్ధిదారులైన వెంగలి స్వామి13 000, నడిపల్లి యాదమ్మ 22 500, తుప్పతి బిక్షపతి 22 500, తుప్పతి మల్లమ్మ 12 500, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ  పేద వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అప్పన్న హస్తంగా పనిచేస్తుందని పేద కుటుంబాలకు ధైర్యాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు లంబరాజు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ కానుకుంట సుదర్శన్, వెంగలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయిలపూర్ గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 29:** రైతులు పంటలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవన ,సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని డాక్టర్ రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భార్గవి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్స్ రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ బస్వారాజ్ ,నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రీసోర్స్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రనూష కౌడిపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి లు రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని రైలాపూర్ గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మే 29 నుండి జూన్ 12 వరకు 15 రోజులపాటు కృషి విజ్ఞాన కేంద్రం తునికి ఆధ్వర్యంలో 15 రోజులలో ప్రతిరోజు మూడు గ్రామాల చొప్పున 45 గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏడిఏ పుణ్యవతి తెలిపారు. రైలాపూర్ గ్రామ రైతులకు వానకాలం పంటలపై అవగాహన కల్పించారు.

**ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ...**

వరి పంటలో రకాల ఎంపిక, విత్తన శుద్ధి, పంటల లో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు క్షేత్రస్థాయిలో వివరించారు.



అలాగే అధిక దిగుబడి నిచ్చే సన్న రకాలు కె,ఎం,ఎం, 1638 దొడ్డు రకం భాగ్యనగర్ దాన్ 7 5 పై అవగాహన కల్పించారు. ప్రతి రైతు విత్తన శుద్ధి తప్పకుండా చేసుకోవాలన్నారు. అందులో భాగంగా విత్తనానికి కేజీ కార్బన్డిజమ్ 3 గ్రాముల చొప్పున వేసి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. రైతులు పంటలలో రసాయన ఎరువులు తగ్గించి జీవన, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు .అదేవిధంగా ప్రతి రైతు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ విస్తరణ అధికారి సౌజన్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహొత్సవం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 29 :** మండల పరిధి మూట్రాజ్ పల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజ స్థంభ ప్రతిష్ట మహొత్సవం కార్యక్రమం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. వేద పండితులు రామకృష్ణ శర్మ ,మనోజ్ శర్మ ,నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మహొత్సవంలో భాగంగా మొదటి రోజు ఉదయం విఘ్నేశ్వర పూజ ,స్వస్తి పుణ్యాహవాచనము, రక్షబంధన ధారణ, ఆచార్య ధీ రూత్విక్ విరనం, సర్వతాభద్ర సహిత మంటపారాధన ,దేవత విగ్రహ మూర్తుల ఊరేగింపు, అగ్ని ప్రతిష్ట, ఆదివాస గణపతి రుద్ర సహిత, నున్యూ హనుమాన్ హెూమాలు జలాధివాసం తీర్థ ప్రసాద వితరణ చేశారు తేదీ 30 శుక్రవారం మంటపారాధన, ఆదావాస హెూమము ,మహస్ర వనము, ఆదివాస హెూమము, ఫలా ,పుష్ప ,శయ్య ధాన్యాదివాసం, తీర్థ ప్రసాద వితరణ. 31 శనివారము మంటపారాధన, ఆదివాస హెూమములు, ఉద్వాసం, యంత్రస్థాపన, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ,నేత్రోన్మీలనం, మహాబలి నివేదన, క్షేత్రపాలక సహిత అష్టదిక్పాల బలి, పూర్ణాహుతి ఆశీర్వచనం, ఆచార్యాది ఋత్విక్ సన్మానం తీర్థ ప్రసాద వితరణ. తదితర కార్యక్రమాలు నిర్వహించారు అలాగే ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు ఈ ప్రతిష్ట మహొత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు మరో రెండు రోజులు నిర్వహించే ఉత్సవ కార్యక్రమాలకు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తన ధన మన శ్రమ సహకారం చేసి భగవంతుని కృపకు పాత్రులు కావాలని ముట్రాజ్ పల్లి గ్రామ పెద్దలు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదల కోసమే ఇందిరమ్మ ఇండ్లు: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్:** ఇండ్లు లేని నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇండ్లు' నిర్మిస్తున్నదని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. గురువారం సిర్గాపూర్ మండలంలోని బొక్కస్ గావ్, అంతర్ గావ్ గ్రామాలలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "తెలంగాణలో ప్రతి గుడిసె వాసికి గృహ ప్రథమమైనదని భావించి, గూడు లేని పేదల గోస తీర్చేందుకు ప్రభుత్వం దీక్షతో పనిచేస్తోంది. అప్పుల బారిన పడిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఎదుర్కొంటూనే, పేదల స్వప్నాల్ని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల రూపంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం," అని ఎమ్మెల్యే అన్నారు. పేదల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, గత బీఆర్ఎస్ పాలనలో ఏర్పడిన ఆర్థిక సమస్యల మధ్యన కూడా ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు. "ప్రతి హామీని నెరవేర్చే దిశగా నిరంతరం కృషి చేస్తున్నాం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి," అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్లు లభించాయని, మళ్లీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాత్రమే ఇళ్ల నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ సతీష్ తివారి, హౌసింగ్ ఏఈ అంకుష్, ఎంపీడీవో మల్సూర్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మనీష్ పాటిల్, నాయకులు యాదవ్ రెడ్డి, రాజేందర్ పాటిల్, పండరీనాథ్ పాటిల్ (మాజీ ఎంపీటీసీ), రవి పాటిల్ (మాజీ సర్పంచ్), మోహన్ రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్, జై రాజ్, శ్యామ్ ముదిరాజ్, తరుణ్ ముదిరాజ్ (యూత్ కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.





## డిఏ బకాయిలు చెల్లించాలి: తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి

నారాయణఖేడ్: ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఎ. బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి డిమాండ్ చేశారు. గురువారం నారాయణఖేడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయ్యే ముందు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పీఆర్సీ గడువు ముగిసిన నేపథ్యంలో, అన్ని శాఖల ఉద్యోగులకు కొత్త పీఆర్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు చంద్రశేఖర్, మల్లయ్య స్వామి, సంజీవ్ కుమార్, రతన్ సింగ్, జగదీశ్వర్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి



**నారాయణఖేడ్, మే 29:** నియోజకవర్గంలో ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి హెచ్చరించారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలో వ్యవసాయ అధికారి శంకర్‌తో కలిసి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాలు మరియు గోదాముల్లో ఎస్ఐ తనిఖీలు నిర్వహించారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించి మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించామని ఆయన అన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులతో సమన్వయంతో ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఎస్ఐ చెప్పారు. రైతులు నకిలీ విత్తనాల విషయమై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శేషశయన హెచ్చరించారు. మండలంలోని ఎరువుల దుకాణాలను గురువారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విత్తనాలను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా రసీదు తీసుకుని భద్రపర్చుకోవాలని సూచించారు. దుకాణదారులు స్టాక్ కు చెందిన రికార్డులు, బిల్లు పుస్తకాలను తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రొబిషినరి (శిక్షణ) ఎస్ఐ కీర్తి రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గొల్ల కురుమల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**చేర్యాల మే29(ప్రజాజ్యోతి): జ** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో యాదవ కమ్యూనిటీ భవనం, ప్రారంభోత్సవం, కురుమ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గొల్ల కురుమల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని,ఆకునూరు గ్రామంలో గొల్ల కురుమల కమ్యూనిటీ హాలుకు నిధులు సమకూరుస్తామన,పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రైతులకు పంటలకు నీటి ఎద్దడి లేకుండా తపాస్ పల్లి రిజర్వాయర్,రంగనాయక సాగర్ నుంచి కాలువల ద్వారా నీటిని తీసుకువచ్చి చెరువుల నింపి పంటలకు నీరు అందేటట్లు చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని జూన్ రెండో తారీకు నుండి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇస్తామని



తెలియజేశారు.రైతు భరోసా జూన్ నెలలో రైతుల ఖాతాల్లోకి పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మురవి, మాజీ జడ్పిటిసి గిరికొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని, ఆకునూరు గొల్లకురుమ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సబ్బండ వర్గాల జననేతకు స్వాగతం పలుకుదాం

**- ఈనెల 31న ఛలో వరంగల్ విజయవంతం చేద్దాం**

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు పిలుపు**

**జగదేవపూర్: మే 29(ప్రజాజ్యోతి)** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పద్మశ్రీ అవార్డు అందుకొని ఈనెల 31న వరంగల్ కు విచ్చేయుచున్న సందర్భంగా కృష్ణ మాది గారికి ఘనంగా స్వాగతం పలకడానికి జగదేవపూర్ మండలంలో ఉన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈరోజు జగదేవపూర్ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు పిలుపు నిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి ఈ 30 సంవత్సరాల కాలంలో మాదిగల వెనుకబాటుతనం పైన అణిచివేత పైన ఎన్నో పోరాటాలు చేసి మాదిగల యొక్క ఆత్మ గౌరవాన్ని దేశం మొత్తం గర్వించే విధంగా ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు ఎమ్మార్పీఎస్ ఈ 30 ఏళ్ల కాలంలో మాదిగల అభ్యున్నతికే కాకుండా సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సమస్యల పైన సంక్షేమ పథకాలపై ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం సాధించడంలోనూ వృద్ధాప్య



పింఛన్లను పెంచడంలోను ఉద్యోగుల ప్రమోషన్లలోను ఎన్నో మిలిటెంట్ పోరాటాలు చేసి విజయాలు సాధించాలని అన్నారు. కృష్ణ మాదిగ గారు ఈ 30 ఏళ్ల కాలంలో దళితుల పక్షాన సమాజంలో అన్నగారు సమస్యల పైన చేసిన పోరాటాల ఫలితమే ఈరోజు పద్మశ్రీ అవార్డు అందుకున్నారని అన్నారు ఈ పద్మశ్రీ అవార్డు యావత్ దళిత జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పద్మశ్రీ అవార్డు అందుకొని ఘనంగా స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున రావాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి పైస స్వామి, గ్యార రతన్ పీర్లపల్లి గ్రామ అధ్యక్షులు అభి నర్సిలు పీర్లపల్లి గ్రామ ఉపాధ్యక్షులు ఎర్ర సాయిలు, లింగంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి వరం

**రాయపోల్ మే 29 ప్రజా జ్యోతి:** నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని బిజెపి సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కును రాయపోల్ మండల పరిధిలోని ముంగిసపల్లి ఎస్సీ కాలనీకి చెందిన లబ్ధిదారులైన కొమ్ము రేణుకకు 19,500/- వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం అందజేయడం జరిగింది. ఇంకా ఎవరైనా హాస్పిటల్ లో చూపించిన పత్రాలను మాకు అందజేసినట్లయితే లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల రవి, నాగరాజు, విజయ్ కుమార్, కరుణాకర్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరీక్షలకై మట్టి నమూనాల సేకరణ

**హుస్నాబాద్, మే 29 (ప్రజా జ్యోతి):** భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలను వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత సేకరిస్తున్నారు. అందులో భాగంగా అక్కన్నపేట మండలం కుందనవాని పల్లెలో గురువారం భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు మట్టి నమూనా కొరకు మట్టిని తీసే విధానాన్ని చూపించడం జరిగిందని తెలిపారు. రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి భూసార పరీక్ష దోహదపడుతుందన్నారు. వేసిన పంటకు నీళ్లలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనప్పుడు భూసార పరీక్ష ద్వారా నీళ్లలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందిస్తుందనీ పేర్కొన్నారు. అంతేకాకుండా అనవసరపు ఎరువులు వాడే ఖర్చును తగ్గించుకోవచ్చున్నారు. అందువలన పంటను వేసే ముందు మట్టి పరీక్ష చేపించడం ద్వారా నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకొని ఆ పోషక పదార్థాలను ఎరువుల రూపంలో వేసి అధిక దిగుబడిని పొందవచ్చని సూచించారు. పొలమంతా ఒకే రకంగా వున్నప్పుడు 5 ఎకరాల విస్తీర్ణానికి ఒక్క నమూనా చొప్పున తీసి, మట్టినమూనా తీయదల్చిన పొలంలో 10 నుండి 12 చోట్ల మట్టి సేకరించాలన్నారు. మట్టినమూనా తీయదల్చిన చోట నేలపై వున్న గడ్డి, చెత్త, కలుపు మొదలగు వాటిని తీసివేయాలన్నారు.



# మినీ స్టేడియానికి పర్యవేక్షణే కరువైంది

హుస్నాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) : హుస్నాబాద్ ప్రాంత క్రీడాకారుల కోసం కోట్ల రూపాయలు వెచ్చించి పట్టణంలో నిర్మించిన మినీ స్టేడియంకు పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం లో అనేక క్రీడలకు నిలయంగా ఉండాలి కానీ అలాంటి పరిస్థితి లేదన్నారు. స్టేడియం లోపల గడ్డి పెరిగిపోయిందని, ఇండోర్ స్టేడియం కిటికీల గ్లాస్ లు కొన్ని పగిలి పోయాయని, షటిల్ కోర్ట్ క్రింది చెక్క మ్యాట్ పగిలి హాల్ గోడలకు బూజు పట్టిందని, హాల్ ను ఎవరు మూస్తారో ఎవరు తెరుస్తారో తెలువని పరిస్థితి ఉందన్నారు. కనీసం ఇప్పటికైన మినీ స్టేడియాన్ని పర్యవేక్షణ చేయాలని కోరారు. ఇండోర్ స్టేడియానికి వెంటనే మరమ్మతులు చేసి క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండాలని, స్టేడియం పర్యవేక్షణ కోసం సిబ్బందిని నియమించాలని కోరారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తి చేయాలి

**భూసేకరణ చేసి ఎడమ కాలువ నిర్మాణం చేపట్టాలి**

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

హుస్నాబాద్, మే 29 ( ప్రజా జ్యోతి): గౌరవెల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ను తీర్చి రైతులకు సాగునీరు అందించాలని, భూసేకరణ చేసి ఎడమ కాలువ నిర్మాణం చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, పార్టీ నాయకులు, రైతుల తోకలిసి గౌరవెల్లి రిజర్వాయర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఐ పార్టీ పోరాట ఫలితంగా అప్పటి ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర రెడ్డి హయాంలో గౌరవెల్లిలో రిజర్వాయర్ కు శంకుస్థాపన చేపించామని కానీ 17 సంవత్సరాలు గడుస్తున్నా రిజర్వాయర్ పూర్తి చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును రీడిజైనింగ్ పేరుతో ప్రాజెక్టు ఎత్తు సామర్థ్యంను పెంచి కాలయాపన చేసారని గుర్తు చేశారు. ప్రజలకు చిరకాల వాంఛ ఇంకా తీరడం లేదని, భూనిర్వాసితుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు పైనా దృష్టి సారించి వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా భూసేకరణ చేపట్టి ఎడమ కాలువ నిర్మాణం చేపట్టాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. పరిశీలనకు ముందు రేగొండ, గోవర్ధనగిరి, మల్చేర్వ్ తండా, నర్సింగ్ తండా గ్రామాల రైతులు చాడ వెంకటరెడ్డి కి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించి ప్రభుత్వం ద్వారా తమ సమస్యలను తీర్చాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్, అక్కన్నపేట్ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, సహాయ కార్యదర్శి బొజ్జపురి రాజు, ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సర్కారు బడిని బలోపేతం చేద్దాం

హుస్నాబాద్, మే 29 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచుదామని, సర్కారు బడిని బలోపేతం చేద్దామని టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన 'బడిబాట ప్రచార జాతా' 2వ రోజు అక్కన్నపేట మండలం నుండి అంతక పేట గ్రామంలో ప్రతి ఇంటికి ప్రచారం చేసుకుంటూ హుస్నాబాద్ చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ బస్టాండు వద్ద ప్రజలను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట అధ్యక్షులు షేక్ వలీ అహ్మద్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయ సంఘంగా టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ ప్రయోజనాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం కోసం ఒక ప్రచార యాత్రను చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత, ప్రభుత్వ యంత్రాంగం అంతా సంకల్పించాల్సిన అవసరం ఉన్నదని గుర్తు చేశారు. మంచి సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని, వాటి ద్వారా మాత్రమే విలువలతో కూడిన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం బోధిస్తున్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పాఠశాలకు కావలసిన సౌకర్యాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపించాలని కోరారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పడిపోతుందన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం బడిబాటను ముందుగానే ఏర్పాటు చేసి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి కృషి చేస్తుందన్నారు. బాధ్యతయుత గల సంఘముగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ ప్రచార జాత మే 31వ తేదీ వరకు సిద్దిపేట జిల్లాలోని 26 మండలాల్లోనీ విద్యార్థుల తల్లిదండ్రులను, యువకులను, ప్రజా ప్రతినిధులను కలిసి పాఠశాలలో బలోపేతం కోసం వారి అభిప్రాయాలను స్వీకరిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం తోపాటు ఉదయం, సాయంత్రం రెండు పూటల విద్యార్థులకు స్నాక్స్ అందజేయాలన్నారు. సిద్దిపేట అర్బన్ రూరల్ మండలాలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ వలీ అహ్మద్, తప్పెట్ల యాదగిరి తోపాటు జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, జిల్లా కార్యదర్శులు శివలింగం, అక్కన్నపేట మండల అధ్యక్షులు బి మోహన్ నాయక్, కోహెడ మండల అధ్యక్షులు రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు తలారి కనకయ్య, గణేష్ రెడ్డి, వనిత, శైలజ, నరసింహులు, రవి నాయక్, శ్రీధర్ పాల్గొన్నారు.

# తాండూర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా సక్సెస్

**-భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు**

**-ఉద్యోగులు కార్యకర్తల సహకారం మరువలేనిది**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



తాండూర్ మే 29 ప్రజా జ్యోతి: తాండూరు నియోజకవర్గంలో కనివిని ఎరగని రీతిలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా సక్సెస్ అయింది. గురువారం రోజు తాండూరు పట్టణం వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నియోజకవర్గముతో పాటు ఇతర ప్రాంతాల నుండి నిరుద్యోగులు భారీగా తరలివచ్చారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజియంయం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళాలో రాష్ట్రంలోని 63 ప్రైవేట్ ప్రముఖ కంపెనీలు పాల్గొన్నట్లు చెప్పారు. ఇట్టి కంపెనీలలో సుమారు 11 వేల ఉద్యోగాల కోసం ఈ జాబ్ మేళా నిర్వహించామని చెప్పారు. ఇందుకు గాను నిరుద్యోగులు వివిధ ఉద్యోగాల కోసం సుమారు 4,000 మందికి పైగా ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేశారని చెప్పారు. దరఖాస్తులను పరిశీలించిన కంపెనీలు వారికి కావలసిన ఉద్యోగాలలో అవకాశం కలిపిస్తూ పలువురికి నియామక పత్రాలను సైతం అందించామని చెప్పారు. నియామక పత్రాలు అందుకున్న నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శు భాకాం క్షలు చెప్పారు. ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, పోలీస్, పంచాయ తీరాజ్, మున్సిపల్, మెడికల్, ఐకేపీ అధికారులకు, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యుదు రమేష్ మహారాజ్ , ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కంపెనీ ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కుమారుడి జన్మదిన వేడుకలు




తాండూర్ మే 29 ప్రజా జ్యోతి: తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కుమారుడు శివకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం రోజు తాండూరు పట్టణంలోని వినాయక కన్వెర్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. అలాగే ఇట్టి జన్మదిన వేడుకలకు డివిఎంసి సభ్యుడు వి కిరణ్,తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డివిస్ కోశ్రిక జనార్ధన్, లు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. అదేవిదంగా కోటిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, ఎస్ శ్రీనివాస్ రెడ్డి,కందనెల్లి నారాయ ణరెడ్డి, కోహీర్ రవి, ఉప్పరి మల్లేశం, జనగాం అనిల్, పీటర్ యాదప్పలు బుయ్యని శివ కుమార్ రెడ్డిని కలిసి జన్మదిన శు భాకాంక్షలు చెప్పారు.

# 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు విక్రయాలు...!

మోమిన్పేట్ మే 29 (ప్రజా జ్యోతి ): రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాల ను పంపిణీ చేస్తున్నట్లు మోమిన్ పేట వ్యవసాయ అధికారి జయశంకర్ బుధవారం ఒక ప్రకటనలో చెప్పారు. ఈ సందర్భంగా వారు మోమిన్ పేట మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న డీసీఎంఎస్ (%ణజమీా%) రైతు సేవా కేంద్రం ద్వారా వ్యవసాయ శాఖ నుండి రేపు (శుక్రవారం) 50% సబ్సిడీపై జీలుగ విక్రయాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా %ణజమీా% మోమిన్ పేట ద్వారా రాయితీ విత్తనాలను విక్రయాలను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జీలుగలు క్వింటాలుకు పూర్తి ధర 14,250 కాగా 50% సబ్సిడీతో ధర పోను రూ. 7125కు ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. జీలుగలు 30 కేజీ సంచికి గాను రైతులు రూ. 2137.50 చెల్లించాలని చెప్పారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలి రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు

**మహబూబ్ నగర్ మే 29 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ):** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ఆదేశించారు. గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ జడ్చర్ల మండలం గంగాపూర్, మిడ్జిల్ మండలం చిల్వేరు, మున్ననూర్ గ్రామాల్లో బాలా నగర్ మండలం, చెన్నవెల్లి ఉదిత్యాల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోళ్లు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమ శాతం వచ్చిన వరి ధాన్యం కొనుగోలు చేసి తరలించాలని సూచించారు. రైతులకు ఏ సమయంలోనూ ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆయన ఆదేశించారు. తర్వాత జడ్చర్లలోని ఎం ఎల్ ఎస్ పాయింట్‌ను సందర్శించారు. స్టేజ్-%××% కదలికను వేగవంతం చేయాలని తదనుగుణంగా అదనపు ట్రక్కులను ఏర్పాటు చేయాలని గోడౌన్ ఇన్‌ఛార్జ్‌కు సూచించారు. బియ్యం నిల్వల నాణ్యత (సన్నబియ్యం) కూడా పరిశీలించి బాగుందని తెలిపారు. తదనంతరం, వెంకటరమణ మరియు సద్గురు రాఘవేంద్ర బాయిల్డ్ రైస్ మిల్లులను సందర్శించారు. అక్కడ ధాన్యాన్ని దిగుమతి, సీఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలని సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి జి.శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ డి.ఎం. రవి నాయక్, తహశీల్దార్లు నర్సింగ్ రావ్, డిటి బాల ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక చికిత్స కేంద్రం సీజ్

**వైద్యం వికటించి మహిళా మృతి**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 29:** వైద్యం వికటించి మహిళా మృతి చెందిన సంఘటన గండీడ్ మండల పరిధిలో వెన్నచెడ్ గ్రామంలో చోటు చేసుకుంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి అయినా గంగసాని మంజుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోవిందుపల్లి తాండాకు చెందిన కోర్ర లక్ష్మీబాయి(55) వైఫ్ ఆఫ్ హన్మే నాయక్ బుధవారం నాడు వెన్నచేడ్ గ్రామానికి ప్రాథమిక చికిత్స నిమిత్తం ఆర్ఎంపీని సంప్రదించగా వైద్య వికటించి మృతి చెందిన విషయం తెలుసుకొని గురువారం నాడు ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసినట్టు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స కోసం వచ్చిన వాళ్లకు ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలని. అంతకుమించి ఎక్కువ చికిత్సలు చేయరాదని ఆర్ఎంపీల పరిధి ఎంతవరకు ఉంటే అంతవరకు మాత్రమే చికిత్స అందించాలని అంతకుమించి ఎక్కువ ప్రాథమిక చికిత్స నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చంద్రశేఖర్. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి. హెల్త్ ఎడ్యుకేటర్ గోపాల చారి. ఏ ఎన్ ఎంలు. ఆశా వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ మాల రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయపరంగా నష్టపరిహారం అందిస్తాం




**గద్వాల మే 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భారత్ మాలా రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయపరంగా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన కే.టీ దొడ్డి మండలం కుచినేర్ల,అయిజ మండలం దేవబండ గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జోగులాంబ గద్వాల జిల్లాలో కేటీ దొడ్డి నుండి రాజోలి వరకు సుమారు 55 కిలోమీటర్ల పొడవున భారత్ మాల రహదారి నిర్మించబడుతున్నదని తెలిపారు. భారత్ మాలా రహదారి పూర్తయిన తర్వాత రవాణా,వ్యవసాయం,వ్యాపారం వంటి అనేక రంగాల్లో జిల్లా వేగవంతమైన అభివృద్ధి సాధించగలదని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 70 నుండి 80 శాతం వరకు పనులు పూర్తయ్యాయని,ఇది రైతుల సహకారంతోనే సాధ్యమైందని పేర్కొన్నారు.రైతుల సహకారంతో మిగిలిన పనులను త్వరగా పూర్తిచేసి,రహదారిని ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకోవరావడం జరుగుతుందని తెలిపారు.రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు.నష్టపరిహారం పెంచే దిశగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో చర్చలు జరుపుతున్నామని,తగిన నిధులు మంజూరు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రైతుల సహకారం వల్లే ఈ ప్రాజెక్టు ఈ స్థాయికి చేరుకుందని కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్‌లో కూడా అదే విధంగా సహకారం అందిస్తే,మిగిలిన పనులు త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ కళాశాలకు ఎంపికైన టి హరిత



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 29:** కోయిలకొండ మండల పరిధిలోని పారుపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థిని టి. హరిత నవోదయ కళాశాలకు ఎంపికైందని పాఠశాల చైర్మన్ డి.నరేందర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవోదయ ప్రవేశ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. నవోదయ కళాశాలకు ఎంపికైన టి. హరితను కోయిలకొండ ఎస్సై తిరుపాజి, మండల విద్యాధికారి వెంకట్. జి శాలువాలతో ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి. హరిత విద్యారంగంలో ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుహారా.ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు హరితను అభినందించారు.

# నకిలీ విత్తనాలు నాసిరకం ఎరువులు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 29 (ప్రజా జ్యోతి)** నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని మాగనూరు ఎస్సై అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోనిమాగనూరు మండల కేంద్రంలో ఎస్సై వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ లు సంయుక్తంగా విత్తనాలు %d% ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు,డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్,లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తు కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల మే 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, ఉద్యోగ ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించినప్పుడే శేష జీవితంలో అది ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందుతున్న ముఖ్య ప్రణాళిక అధికారి(సిపిఓ)లక్ష్మణ్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సరోజలకు జిల్లా యంత్రాంగం తరపున పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ,ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి,ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు.35 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా వివిధ హోదాలలో ఉత్తమ సేవలు అందించడం జరిగిందని,వీరిని ఆదర్శంగా తీసుకొని వచ్చే జనరేషన్ అధికారులకు మీ సూచనలు సలహాలు ఎంతో అవసరం అని అన్నారు.పదవి విరమణ పొందినప్పటికిని సిపిఓ గారి సేవలను రాబోవు రోజులలో నిర్వహించే సెన్సెస్ పనులకు ఉపయోగించుకుంటామని అన్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని,అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న సామాజిక కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు.పదవి విరమణ సందర్భంగా వీరిని జిల్లా కలెక్టర్ పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై నేడు ఆరోగ్య శాఖ మంత్రి సమీక్ష సమావేశం

**మహబూబ్ నగర్ మే 29 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) :** శుక్ర వారం ఉదయం 11.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, మహబూబ్ నగర్ లో మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలపై ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఈ సమీక్షలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహణ, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం సేకరణ, వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక, వర్షాకాలం సన్నద్ధత, సీజనల్ వ్యాధులపై సమీక్షించ నున్నారు.

## రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, మే 29 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు, పాన్ గల్ వెళ్ళే రహదారుల విస్తరణ పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో రోడ్డు విస్తరణ పై సంబంధించిన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు చాలా జాప్యం జరుగుతుందని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని రోడ్డు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి టి.డి.ఎస్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్ లు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో నాలుగింతలు లాభం ఉంటుందని అందువల్ల టి.డి.ఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. టి.డి. ఆర్ అనేది భూమి కోల్పోయే యజమానులకు బాండ్ రూపంలో ఇప్పుడు మార్కెట్ విలువను బట్టి ఇస్తారని ఇది మార్కెట్ పెరిగే కొద్ది విలువ పెరుగుతూ నాలుగింతలు లాభం ఉంటుందని వివరించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. రోడ్డు విస్తరణ పనులు మాత్రం తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్డు భవనాల కార్య నిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బధిరుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి.

**జిల్లా సంక్షేమ అధికారిని సునంద.**

**ప్రజాజ్యోతి మే 29.(గద్వాల డివిజన్) :** జిల్లాలోని వినికిడి లోపం ఉన్న బాలురు, బాలికల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే బధిరుల రెసిడెన్షియల్ పాఠశాల, హైదరాబాద్ నందు 2025-26 విద్యా సంవత్సరనికి గాను 01 తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి లోపం ఉండి వయస్సు 01 నుంచి 14 సంవత్సరాల గల పిల్లలు ప్రవేశాలు పొందవచ్చునని దీనికి గాను సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డ్ మరియు మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ప్రభుత్వ బధిరుల రెసిడెన్షియల్ పాఠశాల, నల్గొండ %క% రోడ్, మలక్ పేట్, హైదరాబాద్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అలాగే, మహబూబునగర్ జిల్లా లో నిర్వహిస్తున్న ప్రభుత్వ శారీరక వికలాంగుల వసతి గృహం లో ఉంటూ చదువుకునటకు ఆసక్తి గల 03 తరగతి నుంచి 10 వ తరగతి చదువుతున్న బాలురు జనన ధ్రువపత్రం సదరం సర్టిఫికెట్ ఆదాయం మరియు కులం సర్టిఫికెట్స్ లతో ప్రభుత్వ బాలుర శారీరక వికలాంగుల వసతిగృహం మెట్టుగడ్డమహబూబునగర్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆమే తెలిపారు.

## జిల్లాలో వర్షాల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి:జిల్లా ఎస్పీ టీ శ్రీ నివాసరావు

**గద్వాల మే 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లా లో ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా చూడాలని,నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఎక్కడైనా రోడ్డు పాడైన,నీరు నిండుకున్న వాహన దారులు రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా తక్షణమే స్పందించి పోలీస్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై మరియు గతంలో జరిగిన కేసుల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వర్షాకాలం ముందస్తుగా ప్రారంభమై నిరంతరంగా కురుస్తున్న దృష్ట్యా సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పోలీస్ స్టేషన్ నందు ఉండేల చూడాలని,ఎక్కడైనా రోడ్డు పాడైన,నీరు నిండుకున్న అక్కడ ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు వెంటనే చేపట్టాలని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో ఇప్పటికే గుర్తించిన హాట్ స్పాట్స్ లలో ఆర్ అండ్ బి వారితో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని, వాహనాలలో అత్యవసర సామాగ్రిని కలిగి ఉండాలని,అలాగే వాగులు వంకలు బ్రిడ్జిలను దాటి ప్రవహిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందాలు నిత్యం షాప్స్,గోదాములలో తనిఖీలు చేపడుతూ ఆక్టివ్ గా ఉండాలని,రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందేల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలని,జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ విజిబుల్ పోలిసింగ్ ను పెంచాలని,ఎలాంటి సమాచారమైనా డయల్ 100 లేదా విపిఓ కు సంప్రదించాలని తెలిపారు. పోలీస్ అధికారులకు,సిబ్బంది పనితీరును సులభతరం చేసుకునేందుకు అమలవుతున్న హెచ్ ఆర్ ఎం ఎస్ ను అందరూ ఆన్లైన్ లో




ఆచరించేవిధంగా చూడాలని,సిబ్బంది లీవ్ లు,గ్రీవెన్స్, రివార్డులు, పనిష్మెంట్లు తదితర వివరాలు హెచ్ ఆర్ ఎం ఎస్ ద్వారా పొందేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నమోదు అయ్యే కేసులకు సంబంధించిన సీడీ ఫైల్స్ ను రైటర్స్ సి సి టి ఎన్ ఎస్ ద్వారా ఆన్లైన్ లో పొందుపరచాలని చర్యలు తీసుకోవాలని, ప్రజావాణి వచ్చిన ప్రతి పిర్యాదలపై తీసుకున్న చర్యలను రిపోర్ట్ ద్వారా పంపాలని,రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్ గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. మెగా వెహికల్ చెకింగ్ లు,కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు నిర్వహించి ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల పై ప్రజలను చైతన్యం చెయ్యాలని,నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన మోసాలు నేరాలపై అధికారులను అడిగి తెలుసుకుని కేసుల నమోదు, దర్యాప్తు,పరిశోధనపై పలు సూచనలు చేశారు.జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తులను పూర్తి చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేయాలని సూచించారు. ఆయా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ,వర్టికల్స్ ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నవీకరిస్తూ ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారితో వారాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించి కోర్టులో జరిగే ప్రతి అంశాన్ని తెలుసుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా నిదితులకు శిక్షలు పడేలా కృషి చెయ్యాలని అన్నారు. ఈ సమావేశం లో డి.ఎస్పీ మొగిలయ్య, ఆలంపూర్, గద్వాల్,శాంతి నగర్ సీఐలు రవి బాబు ,శ్రీనివాస్, టాటా బాబు,ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు,ఐటీ,డీసీ ఆర్బి విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు ఆదేశం**

**వనపర్తి ప్రతినిధి, మే 29 (ప్రజా జ్యోతి):** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం గోపాలపేట, ఏదుట్ల గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ధాన్యం ఎగుమతి, మిల్లుల వద్ద అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జరుగుతున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా కాంట్రాక్టర్ను పిలిపించి లారీల సంఖ్యను పెంచాలని తద్వారా ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం గోపాలపేటలోని వెంకటేశ్వర ఇండస్ట్రీస్ను సందర్శించి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. గోపాలపేట గోదాముకు వెళ్ళి, ధాన్యం నిల్వ అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. తదనంతరం శ్రీరంగాపూర్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీరంగాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై తహసీల్దార్తో చర్చించారు. ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసీఎస్ఓ విశ్వనాథ్, డీఎం జగన్మోహన్, శ్రీరంగాపూర్ తహసీల్దార్ రాజు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 29:** జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ను జిల్లా పోలీస్ అధికారి డి. జానకి గురువారం నాడు సాయంత్రం సందర్శించారు. స్టేషన్లోని కార్యకలాపాలను సమీక్షించి మహిళల భద్రత న్యాయ సేవల విషయంలో మరింత పారదర్శకత వేగవంతమైన స్పందన ఉండాలని అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు పోలీస్ స్టేషన్కు రావడానికి ధైర్యత ఉండాలని తమ సమస్యలు చెప్పుకునే సమయానికి బాధ్యతతో స్పందించాలి. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి మహిళకు న్యాయం జరగాలి సానుభూతితో చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు.షీ టీమ్ సిబ్బందితో మాట్లాడుతూ కేవలం రెస్పాండ్ కాకుండా ప్రొయాక్టివ్గా ఉండాలి. హరాస్మెంట్ ఈవ్-టీజింగ్ డొమెస్టిక్ వేధింపులపై మరింత అప్రమత్తంగా ఉండాలి స్కూల్స్ కాలేజీల వద్ద భద్రత విజిలెన్స్ పెంచాలి. ప్రతి ఘటనను జాగ్రత్తగా రికార్డ్ చేసి బాధితులకు ఆత్మవిశ్వాసం కలిగించేలా మద్దతు ఇవ్వాలి అని స్పష్టం చేశారు.స్టేషన్ లోని పలు రికార్డులు కేసుల ప్రగతి పెండింగ్ విచారణలను పరిశీలించి బాధితులకు న్యాయం త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్. డబ్లు ఎస్సై శైలజ. మహిళా పోలీస్ సిబ్బంది షీ టీమ్ సిబ్బంది ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.